


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శుక్రవారం 17, జులై 2026 | సంపుటి :1 సంచిక : 194 | పేజీలు : 8 , వెల.2.00

## కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను

# నాశనం చేశారు..

- సీతారామ సాగర్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తాం..
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిస్తాం..
- కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశాం
- మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలింది
- నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారు..
- లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుంది
- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట
- మంత్రి ఉత్తమ్ ధ్వజం

కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ఈరోజు (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

వార్త 2లో









### టీఎంసీ, మమతా బెనర్జీకి
## షాక్.. రాజీమానా చేసిన ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ..

తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)కి, ఆ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి రాజ్యసభ ఎంపీ రుక్మిణి మల్లిక్ (కోయెల్ మల్లిక్) షాక్ ఇచ్చారు. టీఎంసీకి, రాజ్యసభ సభ్యత్వానికి రుక్మిణి మల్లిక్ ఇవాళ (గురువారం) రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆమె సమర్పించారు.

2



### అమెరికా ఫెడరల్ రిజర్వ్‌లో
## రఘురామ్ రాజన్ సహా ముగ్గురు భారతీయులకు కీలక పదవులు!

వాషింగ్టన్,అమెరికా కేంద్ర బ్యాంకు 'ఫెడరల్ రిజర్వ్' అత్యంత కీలకమైన సంస్కరణల కోసం భారతీయ నిపుణుల మేధస్సును ఉపయోగించుకోనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీx) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌తో పాటు మరో ఇద్దరు భారత సంతతికి చెందిన ప్రముఖులు.. హార్వర్డ్ ఆర్థికవేత్త రాజ్ చెట్టి, మైక్రోసాఫ్ట్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆశా శర్మలను ఫెడరల్ రిజర్వ్ కీలక టాస్క్‌ఫోర్స్‌లలో సభ్యులుగా నియమించింది.

2



2

### 9వ తరగతిలో మూడో భాష
## వద్దు.. కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక సూచన..


9వ తరగతి విద్యార్థులకు మూడో భాషను తప్పనిసరి చేయడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు పరీక్షలకు పునాది వేసే ఈ దశలో కొత్త భాషను ప్రవేశపెట్టడం విద్యార్థులపై అదనపు ఒత్తిడిని పెంచుతుందని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో 9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టవద్దని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

### హిందూ సంస్కృతిపై
## దాడి చేస్తున్నారు

భాగ్యనగరంలోని పాతబస్తీ సైదాబాద్‌లో ఉన్న సక్సెస్ స్కూల్‌లో రెండోతరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థికి హోమ్‌వర్క్‌లో కల్మా, సూరహ్ ఫాతిహా చదివి రావాలని స్కూల్ డైరీలో రాశారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కొంతమంది హిందూ సంస్కృతిపై బలవంతంగా దాడి చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



2




### సైదాబాద్ స్కూల్‌లో
## వివాదం.. హిందూ విద్యార్థికి కల్మా హోమ్‌వర్క్!

వార్త 2లో

### వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు
## సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తాం

వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్‌నినోపై రాష్ట్ర తొలి శాస్త్రీయ కంటింజెన్సీ ప్లాన్ విడుదల చేస్తామని తెలిపారు. ఈరోజు సచివాలయంలో ఈ ప్రణాళికను విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొన్నారు.



వార్త 2లో

### తెలంగాణ ఎనర్జీ స్టోరేజ్
## హబ్‌గా ఎదుగుతోంది: కేటీఆర్

హైదరాబాద్,

: తెలంగాణలో ఎనర్జీ స్టోరేజ్ హబ్‌గా మార్చేందుకు కేసీఆర్ హయాంలో చేసిన తమ ప్రయత్నాలు ఫలించడం చూసి చాలా సంతోషంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్‌లోని గిగా కారిడార్‌లో అమరరాజా సంస్థ 'కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్' (జ్పూ)ను ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇది మహబూబ్‌నగర్‌లో ఆ సంస్థ పెట్టనున్న రూ.9,500 కోట్ల పెట్టుబడిలో కీలక మైలురాయని తెలిపారు.



## మంత్రులకు కమీషన్ల మీద ఉన్న ధ్యాస..నీళ్లు, కరెంట్ మీద లేదు : హరీష్ రావు

రాష్ట్రంలో ఎప్పుడు కరెంటు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. ఇవాళ 11 జిల్లాల్లో సబ్ స్టేషన్లను ముట్టడించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.



2

# టీఎంసీ, మమతా బెనర్జీకి షాక్.. రాజీమానా చేసిన ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ..

కోల్‌కతా: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)కి, ఆ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి రాజ్యసభ ఎంపీ రుక్మిణి మల్లిక్ (కోయెల్ మల్లిక్) షాక్ ఇచ్చారు. టీఎంసీకి, రాజ్యసభ సభ్యత్వానికి రుక్మిణి మల్లిక్ ఇవాళ (గురువారం) రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆమె సమర్పించారు. దీంతో రాజ్యసభ నుంచి వైదొలిగిన నాలుగో టీఎంసీ ఎంపీగా రుక్మిణి నిలిచారు. ఇప్పటికే ఆ పార్టీ నుంచి సుఖేందు శేఖర్ రాయ్, ప్రకాశ్ చిక్ బరైక్, సుష్మితా దేబ్ తమతమ రాజ్యసభ ఎంపీ పదవులకు రాజీనామా చేశారు. ఈ ఏడాది ఆరంభంలోనే రాజ్యసభకు రుక్మిణి మల్లిక్ ఎన్నికయ్యారు. టీఎంసీ 2026 ఫిబ్రవరి 27న రాజ్యసభ ఎన్నికలకు ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రకటించింది. దీంతో ఏకగ్రీవంగా ఎన్నికై ఏప్రిల్ 6న రాజ్యసభ ఎంపీగా రుక్మిణి ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికైన వెంటనే టీఎంసీ, మమతా బెనర్జీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఓ కొత్త ప్రయాణానికి ఆరంభమని, ఉత్తమంగా పని చేసేందుకు ప్రయత్నిస్తానని రుక్మిణి చెప్పుకొచ్చారు. అయితే ఎంపీగా ఎన్నికై నాలుగు నెలలు గడవక ముందే తన పదవికి ఆమె రాజీనామా చేయడం సంచలనంగా మారింది. కాగా, రుక్మిణి మల్లిక్ రాజీనామాపై టీఎంసీ, మమతా బెనర్జీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనా చేయలేదు.

**ఎవరీ రుక్మిణి మల్లిక్..?**

రుక్మిణి మల్లిక్.. కోయెల్ మల్లిక్ పేరుతో బెంగాలీ చిత్ర పరిశ్రమలో అగ్రశ్రేణి నటి. టాలీ-క్వీన్‌గా ప్రసిద్ధి చెందిన రుక్మిణి రెండు దశాబ్దాలకు పైగా నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. 'నాటర్ గురు', 'శుభోదృష్టి', 'మోన్ మానే నా', 'ప్రేమేర్ కహానీ', '100% లవ్', 'రంగబాజ్' వంటి వరుస హిట్ చిత్రాల్లో ఆమె నటించి మెప్పించారు. రుక్మిణి నటనకు గానూ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ బంగ్లా, రెండు బీఎఫ్‌జేఏ అవార్డులు, ఆనందలోక్ పురస్కార్ వంటి అనేక గౌరవాలను అందుకున్నారు. 2023లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆమెకు మహానాయక్ సమ్మాన్‌ను కూడా ప్రదానం చేసింది. అనంతరం టీఎంసీ పార్టీ ఆమెను రాజ్యసభకు నామినేట్ చేసింది.

# అమెరికా ఫెడరల్ రిజర్వ్‌లో రఘురామ్ రాజన్ సహా ముగ్గురు భారతీయులకు కీలక పదవులు!

వాషింగ్టన్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అమెరికా కేంద్ర బ్యాంకు 'ఫెడరల్ రిజర్వ్' అత్యంత కీలకమైన సంస్కరణల కోసం భారతీయ నిపుణుల మేధస్సును ఉపయోగించుకోనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌తో పాటు మరో ఇద్దరు భారత సంతతికి చెందిన ప్రముఖులు.. హార్వర్డ్ ఆర్థికవేత్త రాజ్ చెట్టి, మైక్రోసాఫ్ట్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆశా శర్మలను ఫెడరల్ రిజర్వ్ కీలక టాస్క్‌ఫోర్స్‌లలో సభ్యులుగా నియమించింది.గత కొన్నేళ్లుగా అమెరికాను వేధిస్తున్న అధిక ద్రవ్యోల్బణాన్ని (×అటశ్రీఫ్‌ఆశీఅ) అదుపు చేయడానికి, ద్రవ్య విధాన రూపకల్పనను పునర్నిర్మించడానికి ఫెడ్ నూతన చైర్మన్ కెవిన్ వార్ష్ (ఖవజఅఅ ఔఇతీంష్ట్ర) గురువారం ప్రకటించిన 5 ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లలో వీరికి చోటు లభించింది.

**రఘురామ్ రాజన్ పాత్ర ఏమిటి?**

2013 నుంచి 2016 వరకు ఆర్‌బీఐ గవర్నర్‌గా పనిచేసిన రఘురామ్ రాజన్.. అంతర్జాతీయ ఆర్థిక స్థిరత్వం, ద్రవ్య విధానాలపై ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారు. గతంలో ఆయన అంతర్జాతీయ ద్రవ్య నిధి (×వీఖీ) ప్రధాన ఆర్థికవేత్తగా కూడా పనిచేశారు. తాజా నియామకం ప్రకారం, ఫెడరల్ రిజర్వ్ 'బ్యాలెన్స్ షీట్ పాలసీ టాస్క్‌ఫోర్స్' (దీుశ్రీుఅషవ నాష్ట్రవవ్ ూశీశ్రీఱషవ ఝంని ఖీశీతీషవ) లో రాజన్ సేవలందించనున్నారు. హార్వర్డ్ ఆర్థికవేత్త కారెన్ డైనాన్, ఫెడ్ మాజీ గవర్నర్ జెరెమీ స్టెయిన్‌లతో కలిసి ఆయన ఈ ప్యానెల్‌లో పనిచేస్తారు.కరోనా సమయంలో దాదాపు వి9 ట్రిలియన్లకు చేరిన ఫెడ్ బ్యాలెన్స్ షీట్‌ను సమీక్షించడం ఈ ప్యానెల్ ముఖ్య ఉద్దేశం. ఫెడ్ ఆస్తుల హోల్డింగ్స్, ద్రవ్య విధాన అమలులో వాటి పాత్ర, దానివల్ల కలిగే లాభనష్టాలపై ఈ కమిటీ లోతైన అధ్యయనం చేస్తుంది.
టాస్క్‌ఫోర్స్‌లో ఇతర భారతీయులు ఎవరు?

**ఈ సంస్కరణల కమిటీలో చోటు దక్కించుకున్న మరో ఇద్దరు భారతీయ నిపుణులు:**

1. రాజ్ చెట్టి (ఆర్థికవేత్త): ఢిల్లీలో జన్మించిన రాజ్ చెట్టి ప్రస్తుతం హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర ఆచార్యులుగా ఉన్నారు. ఆయన 'డేటా టాస్క్‌ఫోర్స్' (ఁఝ ఝంని ఖీశీతీషవ) కు కో-లీడర్‌గా వ్యవహరిస్తారు. వాల్‌మార్ట్ మాజీ సీఈఓ డౌగ్ మెక్‌మిలన్‌తో కలిసి ఆయన పని చేయనున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థలోని అసమానతలు, ఉద్యోగ మార్కెట్‌పై రియల్ టైమ్ డేటాను విశ్లేషించి, ఫెడ్ సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ ప్యానెల్ సహాయపడుతుంది. 2. ఆశా శర్మ (టెక్నాలజీ నిపుణురాలు): మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, ఎక్స్‌బాక్స్ (శఎశీఞ) సీఈఓ అయిన ఆశా శర్మ, 'ప్రొడక్టివిటీ అండ్ జాబ్స్ టాస్క్‌ఫోర్స్' (ూతీశీఎబష్‌ఱఙఱఎ ఖఅ జీశీఎం ఝంని ఖీశీతీషవ) లో సభ్యురాలిగా నియమితులయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వంటి సరికొత్త సాంకేతికతలు దేశ ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, ఆర్థిక వృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ఈ ప్యానెల్ అంచనా వేస్తుంది

**'పారదర్శకత, కొత్త ఆలోచనల కోసమే ఈ నిర్ణయం'**

ఫెడ్ చైర్మన్ కెవిన్ వార్ష్ స్పందిస్తూ, 'వివిధ రంగాలకు చెందిన ప్రపంచ అత్యుత్తమ మేధావులు మాతో కలిసి పనిచేయడానికి అంగీకరించడం గర్వకారణం. ఫెడరల్ రిజర్వ్ పనితీరును మరింత మెరుగుపరచడమే మా లక్ష్యం. నేను నమ్మిన 15 మంది అంతర్జాతీయ నిపుణులను ఈ టాస్క్‌ఫోర్స్‌ల కోసం ఎంపిక చేశాను. ఇది వ్యవస్థలో పారదర్శకతకు, కొత్త ఆలోచనలకు వేదిక కానుంది' అని పేర్కొన్నారు.

# 9వ తరగతిలో మూడో భాష వద్దు.. కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక సూచన..

9వ తరగతి విద్యార్థులకు మూడో భాషను తప్పనిసరి చేయడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు పరీక్షలకు పునాది వేసే ఈ దశలో కొత్త భాషను ప్రవేశపెట్టడం విద్యార్థులపై అదనపు ఒత్తిడిని పెంచుతుందని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో 9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టవద్దని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.సీబీఎస్ఈ అమలు చేస్తున్న మూడు భాషల విధానాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కొత్త భాషను నేర్చుకోవడం మంచిదేనని, అయితే బోర్డు పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో విద్యార్థులపై అదనపు భారం వేయడం సమంజసం కాదని అభిప్రాయపడింది. కొత్త భాషను చిన్న తరగతుల నుంచే బోధిస్తే విద్యార్థులకు అలవాటు కావడానికి సమయం దొరుకుతుందని పేర్కొంది.ఇటీవల సీబీఎస్ఈ 9వ తరగతి నుంచి మూడు భాషల విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో తల్లిదండ్రులు, పాఠశాలలు, విద్యార్థుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమ య్యాయి. అమలుకు తగిన సమయం ఇవ్వలేదని, తగిన పాఠ్య పుస్తకాలు అందుబాటులో లేవని, అలాగే ఇతర సౌకర్యాలు కూడా పూర్తి స్థాయిలో లేవని విమర్శలు వచ్చాయి. కాగా, సుప్రీంకోర్టు ప్రస్తుతం ఈ విధానాన్ని పూర్తిగా నిలిపివేయలేదు. అయితే 9వ తరగతిలో మూడో భాషను తప్పనిసరి చేయడంపై కేంద్రం మరోసారి ఆలోచించాలని స్పష్టం చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణలో కేంద్రం, సీబీఎస్ఈ తమ వైఖరిని వివరించనున్నాయి.

# కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశారు..



## సీతారామ సాగర్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తాం..
## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిస్తాం..
## కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశాం
## మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలింది
## నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారు..
## లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుంది
## మ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట
## మంత్రి ఉత్తమ్ ధ్వజం

భద్రాద్రి కొత్తగూడెం, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ఈరోజు (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం తెలంగాణకు ఎంత నష్టం చేసిందో స్పష్టంగా కనపడుతోందని అన్నారు.

**సీతారామ సాగర్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తాం..**

సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను తూచా తప్పకుండా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిస్తామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సీతారామసాగర్‌కు కనీసం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీతారామసాగర్ బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని అన్నారు. కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశామని చెప్పారు. మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని విమర్శించారు. డీపీఆర్‌లో ఉన్న ఫౌండేషన్‌ను మార్చి మరో పద్ధతిలో నిర్మించారని తెలిపారు.

**నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారు..**

సుందిళ్ల ప్రతిపాదిత స్థలంలో కాకుండా మరో చోట నిర్మించారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రైతుల నుంచి తాము వరి కొనుగోళ్లు చేసి నేరుగా అకౌంట్‌లో డబ్బులు వేశామని వెల్లడించారు. మూడు బ్యారేజీలు టెస్ట్ నడుస్తోందని.. లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్ట్ కూడా సరిగా ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌దే అని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఉద్ఘాటించారు. రాష్ట్ర పాలన మొత్తం ఈ జిల్లా నుంచే కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారు

## కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

భాగ్యనగరంలోని పాతబస్తీ సైదాబాద్‌లో ఉన్న సక్సెస్ స్కూల్‌లో రెండోతరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థికి హోమ్‌వర్క్‌లో కల్మా, సూరహ్ ఫాతిహ్ చదివి రావాలని స్కూల్ డైరీలో రాశారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కొంతమంది హిందూ సంస్కృతిపై బలవంతంగా దాడి చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యం తీరుపై ధ్వజమెత్తారు.

**సెక్యూలర్ సంఘాలు ఎందుకు నోరు మెదపట్లేదు..**

ఈరోజు (గురువారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. కల్మా సూరహ్ ఫతే చదవాలని హుకుం జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. సోకాల్డ్ సెక్యూలర్ సంఘాలు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు? అని ప్రశ్నించారు. హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఈ విషయాన్ని ఖండించాలని అన్నారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తే... తెలంగాణ అంతటా ఇదే సంస్కృతి విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**మజ్లిస్ నాయలపై చర్యలు తీసుకోవాల్సిందే..**

ఆటోడ్రైవర్ భరత్‌ను వేధించిన పోలీసులు, మజ్లిస్ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. భరత్ రాసిన దాంట్లో తప్పేముంది? అని ప్రశ్నించారు. హిందువుల గురించి ఉర్దూలో ఆటోల్లో, గోడలపై రాసుకున్న వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదు? అని నిలదీశారు. వాళ్లకో న్యాయం?, భరత్‌కు ఇంకో న్యాయమా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. హిందూ విద్యార్థులందరికీ బొట్టు తప్పనిసరి చేస్తామని స్పష్టం చేశారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పాటించేలా చర్యలు తీసుకుంటామని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

# సైదాబాద్ స్కూల్‌లో వివాదం.. హిందూ విద్యార్థికి కల్మా హోమ్‌వర్క్!

హైదరాబాద్:

నగరంలోని పాతబస్తీ సైదాబాద్‌లో ఉన్న సక్సెస్ స్కూల్‌లో హోమ్‌వర్క్‌కు సంబంధించిన ఓ ఘటన వివాదానికి దారితీసింది. రెండో తరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థికి కల్మా, సూరహ్ ఫాతిహ్ చదివి రావాలని హోమ్‌వర్క్ ఇవ్వడంతో పాటు అదే విషయాన్ని స్కూల్ డైరీలో కూడా రాయడం సంచలనంగా మారింది. ఈ విషయాన్ని గమనించిన విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి సదరు టీచర్‌ను ప్రశ్నించారు. తమ కుమారుడికి ఇలాంటి హోమ్‌వర్క్ ఎందుకు ఇచ్చారంటూ వివరణ కోరారు.తమ పిల్లలకు మతపరమైన అంశాలను నేర్చుకోవాలని చెప్పడంపై తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేయగా, 'మా స్కూల్‌లో చదవాలంటే ఇవి నేర్చుకోవాల్సిందే' అని సదరు టీచర్ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై స్కూల్ యాజమాన్యం, సంబంధిత టీచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు.కాగా, ఈ వివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. హిందూ విద్యార్థికి కల్మా, సూరా ఫాతిహ్ చదవాలని హోమ్‌వర్క్ ఇవ్వడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తాం: మంత్రి తుమ్మల

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్‌నినోపై రాష్ట్ర తొలి శాస్త్రీయ కంటింజెన్సీ ప్లాన్ విడుదల చేస్తామని తెలిపారు. ఈరోజు సచివాలయంలో ఈ ప్రణాళికను విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఆయా మండలాలు, జిల్లాల వారీగా వర్షపాతం లోటు వివరాలు అందజేయాలని అధికారులకు సూచించారు.రెండు నెలల వాతావరణ అంచనాల ఆధారంగా కార్యాచరణ రూపొందిస్తామని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు. ఐఎండీ సమాచారంతో రోజువారీ వాతావరణ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. రైతులకు పంటల ఎంపిక, నీటి వినియోగంపై శాస్త్రీయ సూచనలు అందజేస్తామని చెప్పారు. ఆయా పంట నష్టాల నివారణకు అన్ని శాఖల సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# మంత్రులకు కమీషన్ల మీద ఉన్న ధ్యాస..నీళ్లు, కరెంట్ మీద లేదు : హరీష్ రావు

హైదరాబాద్:

రాష్ట్రంలో ఎప్పుడు కరెంటు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. ఇవాళ 11 జిల్లాల్లో సబ్ స్టేషన్లను ముట్టడించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ హయాంలో కరెంట్ పోతే వార్త.. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఉంటే వార్త అని ప్రభుత్వ నిరక్ష్యం రాష్ట్రానికి, రైతులకు శాపంగా మారిందని హరీష్ రావు విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల థర్మల్ విద్యుత్ కేంద్రాలు, బొగ్గు కొరత వల్ల థర్మల్ విద్యుత్ కేంద్రాలు మూతపడే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. బొగ్గు కొరత, నిర్వహణ వైఫల్యం వల్ల విద్యుత్ ఉత్పత్తి జరగటం లేదని, 7,100 మె.వా. సామర్థ్యం ఉంటే.. 3,000 మె.వా. కూడా ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. విద్యుత్ ఉత్పత్తి చేయలేక..రాష్ట్రంలో కోతలు విధిస్తున్నారని, రైతులకు 24 గంటలు కాదు కదా..8 గంటల విద్యుత్ కూడా ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులకు కమీషన్ల మీద ఉన్న ధ్యాస నీళ్లు, కరెంట్ మీద లేదని, కరెంట్ కనీసం 8 గంటలనా ఇవ్వాలని



రాష్ట్రంలో రైతులు ధర్నా చేస్తున్నారని అన్నారు. మాజీ సిఎం కెసిఆర్ ఎంతో ముందుచూపుతో భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాలు పెట్టారని, ప్రైవేటులో అధిక ధరకు 80 వేల యూనిట్ల విద్యుత్ ను కొంటున్నారని హరీష్ రావు పేర్కొన్నారు.

అరుణ్ సమాచారమ్

# నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే దీక్ష

## టిటిడి అధికారిక వెబ్‌సైట్‌నే ఫాలో కండి

### నకిలీ పోర్టల్‌లతో జాగ్రత్త: అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి

**తిరుమల,**

తిరుమల శ్రీవారి దర్శనం, వసతి గదులు, ఆర్జిత సేవలు తదితర బుకింగ్‌ల కోసం భక్తులు తప్పనిసరిగా తితిదే అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వేదికలలో, అనధికారిక వెబ్‌సైట్లలో, మధ్యవర్తుల ద్వారా వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని ఆయన భక్తులకు సూచించారు. భక్తుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని కొందరు నకిలీ వెబ్‌సైట్లు, అక్రమ మార్గాల ద్వారా డబ్బులు వసూలు చేసే ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని, అలాంటి వారి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. శ్రీవారి దర్శనం, వసతి, సేవల బుకింగ్‌లు, టికెట్ల విడుదల, రద్దు అయిన టికెట్ల లభ్యత, వివిధ దర్శనాల సమాచారం, వేచి ఉండే సమయం వంటి అన్ని వివరాలను తితిదే అధికారిక వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అలాగే ఎస్వీబీసీ ద్వారా కూడా భక్తులకు నిరంతరం అధికారిక సమాచారాన్ని చేరవేస్తున్నామని చెప్పారు. టికెట్లకు సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే తితిదే కాల్ సెంటర్ నెం. 155257 సంప్రదించాలని, అక్కడ అధికారికంగా పూర్తి సమాచారం, స్పష్టత అందిస్తారని తెలిపారు. శ్రీవారి సేవలో పారదర్శకత, భక్తుల భద్రతకు తితిదే అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అధికారిక మార్గాల ద్వారానే సేవలను పొందాలని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి భక్తులకు పునరుద్ఘాటించారు.

## మాదాపూర్‌లో ఓ వ్యక్తి దారుణ హత్య

### కత్తులతో దాడి చేసి కిరాతకంగా హతం

**హైదరాబాద్జు**

నగరంలోని మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కత్తులతో దాడి చేసి మరీ యువకుడిని కొందరు వ్యక్తులు కిరాతకంగా చంపేశారు. మృతుడు వరంగల్ జిల్లా మాదన్నపేట్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిన్నపల్లి భాస్కర్‌గా పోలీసులు గుర్తించారు. కులాంతర ప్రేమ వ్యవహారమే హత్యకు కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువతిని భాస్కర్ ప్రేమించాడు. అయితే కులం వేరు కావడంతో వారి ప్రేమను అమ్మాయి కుటుంబ సభ్యులు అగింకరించలేదు. మూడు సంవత్సరాల క్రితం అమ్మాయిని వేరే వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారు. పెళ్లి అయినప్పటి నుంచీ అమ్మాయికి భర్తతో తరుచూ గొడవలు జరిగాయి. దీంతో ఆమెకు భర్త విడాకులు ఇచ్చేశాడు. తన కూతురి విడాకులకు కారణం గతంలో ప్రేమించిన భాస్కర్ కారణమని అమ్మాయి తండ్రి రాజు కక్ష పెంచుకున్నాడు. గతంలో భాస్కర్‌ను చంపుతామంటూ అమ్మాయి తండ్రి, కుటుంబసభ్యులు బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని అయ్యప్ప సొసైటీలో భాస్కర్ ఉంటున్న హాస్టల్‌కు ఐదుగురు వ్యక్తులు వచ్చారు. హాస్టల్ నుంచి కిందకు వచ్చిన భాస్కర్‌ను దుండగులు అతికిరాతకంగా కత్తులతో పొడిచి చంపేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అయితే అమ్మాయి కుటుంబసభ్యులే తన తమ్ముడిని హత్య చేశారంటూ భాస్కర్ అన్న మధు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత రెండేళ్లుగా భాస్కర్ మా వద్ద చెఫ్‌గా పని చేస్తున్నాడు. భాస్కర్ కోసం రాత్రి పదకొండు గంటల ప్రాంతంలో కొందరు వ్యక్తులు వచ్చారు. భాస్కర్‌తో మాట్లాడాలని చెప్పడంతో గేటు బయటకు రాగానే అతడిపై దాడి చేశారు. కత్తులు, కర్రలతో కొట్టారు... దీంతో స్పాట్‌లోనే చనిపోయాడు. రెండేళ్లలో భాస్కర్ కోసం ఎవరూ రాలేదు.. రాత్రి వచ్చిన వాళ్లను మొదటిసారి చూశాము. మేము అడ్డుకునే ప్రయత్నం చేసినా వారు ఆగలేదు . 'మా పరువు తీశావ్' అంటూ భాస్కర్‌పై విచక్షణారహితంగా దాడి చేశారు' అంటూ తోటి సిబ్బంది చెప్పారు.

## ఐటి ఎగుమతులు ధమాల్

### దిగజారుతున్న హైదరాబాద్ ప్రభ

### గోదావరి జలాలు లిఫ్ చేయకుండా బాబుకు దాసోహం

### మండిపడ్డ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

**హైదరాబాద్,**

హైదరాబాద్ అనగానే ఒకప్పుడు చార్మినార్ గుర్తొచ్చేది ..ఇపుడు ఐటీ ,ఫార్మా పరిశ్రమలకు హైదరాబాద్ పేరు గాంచిందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. వేగంగా పురోగమిస్తున్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా ఉన్న పరిస్థితి నుంచి రేవంత్ పాలనలో దిగజారే దాకా వెళ్తోందన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. 2014లో 50 వేల కోట్ల రూపాయలు ఉన్న ఐటీ ఎగుమతులను 2023లో 2 లక్షల కోట్లు దాటేలా కేటీఆర్ శ్రమించారు. 3 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయి నుంచి కేటీఆర్ 9 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయికి కేటీఆర్ హైదరాబాద్‌ను మార్చారు.. ఇపుడు అందరూ సిగ్గుపడేలా పరిస్థితి మారింది. రేవంత్ రెడ్డి 18 గంటలు కష్టపడి ఐటీ పరిశ్రమను చంపేసే పని చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ కు కాగ్నిజెంట్ రాం రాం అన్నది.. 15 వేల నుంచి 20 వేల ఉద్యోగాలు కల్పించే కాగ్నిజెంట్ విశాఖకు తరలుతోంది. కాగ్నిజెంట్‌ను రెండు చోట్ల విస్తరించేలా గతంలో రెండు ఎంఓయూలు కుదిరాయి. అయినా కాగ్నిజెంట్ హైదరాబాద్ నుంచి విశాఖకు మారుతోంది. లోకేష్ దగ్గర ఉన్న మంత్ర దండం ఏమిటీ..? రేవంత్ దగ్గర లేనిదేమిటన్నారు. 7 వేల ఐటీ ఉద్యోగాలు తగ్గాయని భట్టి అసెంబ్లీలోనే చెప్పారు. రేవంత్ రెడ్డి ఉద్యోగాలను మింగేస్తున్నారు. కేటీఆర్ సగటున 60 వేల ఉద్యోగాలు పెంచితే రేవంత్ రెడ్డి 6 వేల ఉద్యోగాలు తగ్గిస్తున్నాడు. ఇప్పటికే లక్షా 20 వేల ఉద్యోగాలు కోల్పోయాం. మంత్రి శ్రీధర్



బాబు పరిస్థితి కుడిదిలో పడ్డ ఎలుకలా తయారైంది.. మాట్లాడితే మంత్రి పదవి పోతుంది అనే భయం ఉందన్నారు. ఐటీ మీద ఆధార పడుతున్న వారి పరిస్థితి ఏమిటీ..? దావోస్ పోయి పెద్దపెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి తెచ్చిన పెట్టుబడులపై శ్వేత పత్రం ప్రకటించాలని దాసోజ్ శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. దుర్గం చెరువు దగ్గర నిర్మాణ వ్యర్థాల కుప్ప పెద్దది అవుతోంది. మరో జవహర్ నగర్ డంప్ యార్డ్ తయారవుతోంది. కేటీఆర్ హయాంలో టీఎస్ఐ పాస్‌తో 18 లక్షలకుపైగా ఉద్యోగాలు ప్రైవేటు రంగంలో వచ్చాయి. కాళేశ్వరం నీళ్లు ఆంధ్రాకే.. ఐటీ పరిశ్రమలు ఆంధ్రకేనా..? రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రా ?ఆంధ్రాకు ముఖ్యమంత్రా ? లేక ఏపీ సీఎం చప్రాసా అంటూ ప్రశ్నలు కురపించారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది..? నిరుద్యోగులు ఉద్యోగాలు అడిగితే గొడ్లను బాదినట్టు బాదుతున్నారు..హిట్లర్ పాలనతో పెట్టుబడులు వస్తాయా ? .. సీఎం రక్తం ,బూతు భాషలతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయా.. ? కాళేశ్వరంతో నీళ్లు ఇయ్యమంటే రక్తం కావాలంటాడు..గోదావరి జలాలు లిఫ్ట్ చేస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని రేవంత్ భయపడుతున్నాడని మండిపడ్డారు.

### ఇంట్లోనే గృహనిర్బంధం చేసిన పోలీసులు

### పోలీసుల తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

### వెంటనే బాల్కొండ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**నిజామాబాద్,**

బాల్కొండ నియోజకవర్గం, భీంగల్ ప్రజల దశాబ్దాల కల అయిన అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఒకరోజు నిరాహారదీక్ష చేపట్టారు. అయితే తాను తలపెట్టిన శాంతియుత 'కఠోర నిరాహార దీక్ష'ను పోలీసు బలగాలతో అడ్డుకోవడం రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, రాక్షస చర్య అని ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యల సాధన కోసం తాను అహింసా మార్గంలో నిరసన తెలియజేస్తుంటే, ప్రభుత్వం పోలీసులతో ఉక్కుపాదం మోపాలని చూడటం శోచనీయమన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై, దాదాపు 75 శాతం పనులు పూర్తి చేసుకున్న భీంగల్ 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే, భీంగల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తి చేయాలని, మూతపడిన భీంగల్ బస్ డిపోను పునఃప్రారంభించాలని కోరారు. గత మున్సిపల్ ఎన్నికల ముందు రూ. 12 కోట్ల నిధులతో ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పెండింగ్ పనుల సాధన కోసమే 15వ తేదీన చుక్క మంచి నీరు కూడా ముట్టకుండా ఒక రోజు కఠోర నిరాహార దీక్షకు పూనుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ఎలాంటి రాస్తారోకోలు, ధర్నాలు చేయకుండా, తనకు తాను శిక్ష వేసుకుంటూ అత్యంత శాంతియుతంగా ఒకరోజు దీక్ష చేస్తానని ప్రకటిస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందని ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను ఉదయం నిద్రలేవక ముందే, కనీసం స్నానం కూడా చేయకముందే వందలాది మంది పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టి తనను బయటకు వెళ్లనివ్వకుండా గృహ నిర్బంధం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ కార్యకర్తలను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేసి జైళ్లలో పెడుతున్నారని, భీంగల్ లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని తొలగించి, ఫ్లెక్సీలను సైతం చించేయడం ప్రభుత్వ



రాక్షసత్వానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వానికి నిజంగా ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే, ఈ అభివృద్ధి పనులను నెల లేదా రెండు నెలల్లో పూర్తి చేస్తామని అధికారికంగా స్పష్టమైన హామీ ఇస్తే తాను తక్షణమే ఈ ఒక్కరోజు చేపట్టిన దీక్ష విరమిస్తానని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. అది చేతకాక, పోలీసులతో బెదిరిస్తే భయపడేది లేదని తేల్చిచెప్పారు. ప్రజా ప్రతినిధిగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. తనను ఇంట్లో నిర్బంధించినా, పోలీస్ స్టేషన్ కు తరలించినా, లేదా జైల్లో పెట్టినా తన సత్యాగ్రహం, కఠోర నిరాహార దీక్ష ఎక్కడ ఉంటే అక్కడే కొనసాగుతుందని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. భీంగల్ పట్టణ, మండల ప్రజలు, యువత, కుల సంఘాలు, వీడీసీ సభ్యులు, బాల్కొండ నియోజకవర్గ ప్రజలందరూ ఈ న్యాయమైన పోరాటానికి మరియు నిరాహార దీక్షకు మనస్ఫూర్తిగా మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తలపెట్టిన నిరాహార దీక్షను భగ్నం చేసేందుకు. ఉదయం నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఎక్కడికక్కడ గృహనిర్బంధాలతో పాటు అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని వేల్పూర్‌లోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. శాంతియుతంగా నిరసన చేయాలని తలపెట్టగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉదయం నుంచి నిర్బంధాలతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు.

## రైతుల పంటల మార్కెటింగ్ బాధ్యత ప్రభుత్వాలదే..

### కార్పొరేట్ కంపెనీల లాభాలకు రైతులను బలి చేయడం తగదు.

### -రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య

**ఏలూరు**

రైతుల పంటల మార్కెటింగ్ బాధ్యత ప్రభుత్వాలదేనని, కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం రైతులను బలి చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు జయప్రదం చేసిన వలంటీర్లకు,కార్యకర్తలకు అభినందన సభ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి.ప్రసాద్ అధ్యక్షతన ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయం హాలులో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు ఏలూరులో ఘనంగా నిర్వహించిన ఆహ్వాన సంఘం కమిటీ వారికి, వాలంటీర్స్ గా సేవలు అందించిన వివిధ సంఘాల వారికి, పెద్దలు,ప్రముఖులు, దాతలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదములు తెలియజేశారు. రాష్ట్ర రైతు ఉద్యమానికి ఈ మహాసభలు ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. ఈ రైతు రాష్ట్ర మహాసభల్లో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఏడు కమిషన్లుగా చర్చించామని,పంటల వారీగా ఆయా పంటల రైతుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పంటల రైతుల సమస్యలపై, సాగునీటి ప్రాజెక్టుల సమస్యలపై, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించామని చెప్పారు. మహాసభలో చేసిన తీర్మానాలు అనుగుణంగా రైతాంగ సమస్యలపై సంబంధిత రాష్ట్ర మంత్రులకు, రాష్ట్ర ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు వివరించారు. రైతులు కష్టపడి పండించిన పంటలు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటల మార్కెటింగ్ అంతా ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో ఉండడం వలన వారి కబంధహస్తాల్లో రైతు నలిగిపోతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలంలో మొక్కజొన్న, కందులు, శనగలు, వర్జీనియా పొగాకు, మామిడి,జీడి మామిడి,పత్తి,కోకో,రొయ్యలు తదితర పంటల రైతులు మార్కెటింగ్ మాయాజాలంతో నష్టపోయారని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలోని రైతులు రోజురోజుకి సంక్షోభంలో కూరుకు పోతున్నారని, ఈ సంక్షోభ కాలంలో రైతును రక్షించుకునేందుకు సమస్యల పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. కార్మిక,కర్షక ఐక్యతతో ముందుకు సాగుదామని చెప్పారు. అసంపూర్ణంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, సిఐటియు నాయకులు కె. పోశమ్మ, పంపన రవికుమార్, ఎం.ఇస్సాకు, ప్రజానాట్యమల జిల్లా కార్యదర్శి పి.మంగరాజు, ఐద్వా నాయకురాళ్లు హైమావతి, అరుణ కుమారి, వివిధ సంఘాల నాయకులు సిహెచ్. సుందరయ్య, ముస్తఫా ఆలీ, జి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ ఎంప్లాయిస్ నిరసన

**కరీంనగర్,**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లోని కోల్, యాష్ హ్యాండ్లింగ్ విభాగాల నిర్వహణను ప్రైవేట్ కు కట్టబెట్టే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ పవర్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపారు. నల్ల బ్యాడ్జీలు ధరించి కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ముందు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న మేనేజ్ మెంట్ మొండి వైఖరితో వ్యవహరిస్తూ టెండర్లను రద్దు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి

### తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్

**జగిత్యాల,**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి భోగ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో బుధవారం ఫెడరేషన్ జోన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో పీఆర్‌సీ ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచినా దాని గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం ఉద్యోగులు, ఉపాధ్యాయులను మోసం చేయడమేనని ఆరోపించారు. హక్కుల కోసం పోరాడితే గొంతెమ్మ కోర్కెలు కోరినట్లుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులను చులకన చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త పేర్లతో పాఠశాలలు ఏర్పాటు చేసి, ప్రస్తుతం ఉన్న పాఠశాలలను రేషనలైజేషన్ పేరిట 27 వేల పాఠశాలలను, 4 వేలకు కుదించడం అనే అశాస్త్రీయ విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తమ సర్వీస్ మొత్తంలో ఏ ఒక్క పదోన్నతి కూడా పొందకుండా పదవీ విరమణ పొందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయ పోస్టును కేటాయించి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. 2023లో మల్టిజోన్ పరిధిలో ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది వివిధ జిల్లాలకు వెళ్లిన వారికి బదిలీ అవకాశం కల్పించాలని సూచించారు. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రంలో 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయడానికి ఆంధప్రదేశ్ రాష్ట్రం ముందుకు వచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొక్కుల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు

**భూదాన్ పోచంపల్లి,**

భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముకి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఈ నెల 18న దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ లకు బీఎస్సీ, ఎంపీసీ, ఎం ఎస్ సి, బి జెడ్ సి, ఎం జెడ్ సి, బీకాం సిఏ, బీకాం జి పి ఏ, ఎస్టీలకు ఎంపీసీ -1, బీకాం జి 2, మైనార్టీ బి జెడ్ సి -1 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు స్క్రీనింగ్ పరీక్షకు ఈ నెల 18న ఉదయం 9 గంటల లోపు సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. కనీసం 152 సెంటీమీటర్ల ఎత్తు, కంటి చూపు, రన్నింగ్ షూస్, దుస్తుల నియమావళి, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు ఫొటోలు, విద్యార్హత ఇంటర్మీడియట్ మార్కుల మెమో, ఎస్ఎస్సి, ఆధార్ కార్డ్, అన్ని ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని, అన్ని స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఖాళీ సీట్ల లభ్యతకు లోబడి మాత్రమే ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు.

## నిర్మల్‌లో యువకుడి దారుణ హత్య

**నిర్మల్,**

జిల్లా కేంద్రంలోని విశ్వనాథ్ పేట్ వైఎస్సార్ నగర్ కాలనీ సమీపంలో ఓ యువకుడి ని దుండగులు దారుణంగా హత్య చేశారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. అదే కాలనీకి చెందిన అస్లం (23) అనే యువకుడు ఆటోలో వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు వాహనంలో వచ్చి ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. మెడ, కడుపులో కత్తులతో పొడిచి అక్కడి నుంచి పరారయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఘటన స్థలాన్ని డీఎస్పీ శ్రీనివాస్ పరిశీలించారు. హత్యకు గల కారణాలు తెలుసుకుంటున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# కాళేశ్వరం బ్యారేజీల పై హైకోర్టు విచారణ

## కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు.




హైదరాబాద్(అర్జున్ సమాచారం ప్రతినిధి. జులై. 7

కాళేశ్వరం బ్యారేజీల అంశంపై కేంద్రం, తెలంగాణ ప్రభుత్వం, ఎన్డీఎస్యే కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ పిల్లర్ల మరమ్మతులు చేపట్టకుండా రాజకీయాలు చేస్తున్నారని హైకోర్టులో పిటిషన్ దాఖలయిన విషయం తెలిసిందే.కాళేశ్వరం ప్రాజెక్టును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని పిటిషనర్ ఆరోపణ. రైతుల ప్రయోజనాల కోసం ఎన్డీ ఎస్ ఏ నివేదిక ప్రకారం మేడిగడ్డను పునరుద్ధరించాలని వాదన. మిగిలిన రిజర్వాయర్లపై కూడా ఎన్డీఎస్ ఏ దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, కన్నెపల్లి, సుందిళ్ల పంప్హౌస్ల భద్రతపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఎన్డీఎస్ ఏ తో పాటు సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# సంపాదకీయం...

## కొత్త ఆస్పత్రులు సరే.. నిపుణులేరీ?

ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధి చెందిన రాష్ట్రానికి అసలైన కొలమానం. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఏ ప్రభుత్వానికైనా ప్రాథమిక బాధ్యత. అయితే రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్యకళాశాలల్లో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత తీవ్రస్థాయికి చేరుకోవడం ప్రజారోగ్య వ్యవస్థకు ఆందోళన కలిగించే పరిణామం. ఒకవైపు కొత్త వైద్య కళాశాలలు, టీచింగ్ ఆసుపత్రులు ప్రారంభమవుతుంటే, మరోవైపు వాటిలో సేవలందించాల్సిన నిపుణులైన వైద్యులు లేకపోవడం ఆరోగ్య రంగంలో విధానపరమైన లోపాలను స్పష్టంగా బయటపెడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 4,000 మంది స్పెషలిస్ట్ వైద్యులు అవసరమనే అంచనా పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 61 శాతం అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. వైద్య విద్యకు అధ్యాపకులు ఎంత అవసరమో, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి స్పెషలిస్ట్ డాక్టర్లు అంతే అవసరం. ఈ రెండు రంగాల్లోనూ ఏర్పడిన ఖాళీలు ఒకదానిపై మరొకటి ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి తెలంగాణ జిల్లాల వార్తలు ఇటీవల రాష్ట్రంలో మూడు కొత్త టీచింగ్ ఆసుపత్రులు ప్రారంభమయ్యాయి. ఇవి ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడంతో పాటు వైద్య విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాల్సిన కేంద్రాలుగా రూపుదిద్దుకోవాలి. కానీ ఈ మూడు ఆసుపత్రులకే దాదాపు 600 మంది స్పెషాలిటీ వైద్యులు అవసరమవడం పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉందో తెలియజేస్తోంది. భవనాలు నిర్మించడం, పరికరాలు సమకూర్చడం మాత్రమే సరిపోదు. వాటిని సమర్థవంతంగా నడిపించే మానవ వనరులు లేకపోతే ఆ పెట్టుబడులన్నీ ఆశించిన ఫలితాన్ని ఇవ్వవు. ప్రభుత్వం వరుసగా నియామక నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నప్పటికీ పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీకావడం లేదు. ఎంపికైన వారిలో చాలామంది విధుల్లో చేరకపోవడం, చేరిన వారిలో కొందరు కొద్ది కాలానికే రాజీనామా చేసి ప్రైవేట్ రంగానికి వెళ్లిపోవడం సాధారణంగా మారింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం ప్రభుత్వ రంగంలో లభించే వేతనాలు, ప్రోత్సాహకాలు, ఉద్యోగ పరిస్థితులు ప్రైవేట్ రంగంతో పోలిస్తే ఆకర్షణీయంగా లేకపోవడమే. పంజాబ్‌లో రగులుతున్న రాజకీయం నేటి వైద్య రంగంలో సూపర్ స్పెషాలిటీ పూర్తి చేసిన ఒక వైద్యుడికి ప్రైవేట్ ఆసుపత్రుల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయి. అధిక వేతనం, ఆధునిక సాంకేతిక వనరులు, పరిశోధనకు అనుకూల వాతావరణం, వృత్తిపరమైన స్వేచ్ఛ వంటి అంశాలు వారిని ప్రభుత్వ సేవలకు దూరం చేస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధిక పని భారం, పరిమిత సిబ్బంది, పరిపాలనా ఒత్తిళ్లు, పదోన్నతుల్లో ఆలస్యం వంటి అంశాలు కూడా వైద్యుల్లో నిరుత్సాహాన్ని పెంచుతున్నాయి. ఈ కొరత ప్రభావం నేరుగా ప్రజలపైనే పడుతోంది. ఒక స్పెషలిస్ట్ డాక్టర్‌కు వందలాది మంది రోగులు రావడంతో చికిత్స ఆలస్యమవుతోంది. శస్త్రచికిత్సల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అత్యవసర వైద్య సేవలు కూడా ఒత్తిడికి గురవుతున్నాయి. చివరకు పేద, మధ్యతరగతి ప్రజలు భారీ ఖర్చుతో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఆరోగ్య సేవల్లో అసమానతలు మరింత పెరుగుతున్నాయి. వైద్య విద్య కూడా ఈ కొరతతో తీవ్రంగా దెబ్బతింటోంది. అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థులకు తగిన క్లినికల్ శిక్షణ అందడం లేదు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణ లేకపోతే భవిష్యత్ వైద్యుల నైపుణ్యాలపై ప్రభావం పడుతుంది. నేటి లోటు రేపటి వైద్య సేవల నాణ్యతను కూడా దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని మార్చాలంటే సాధారణ నియామక ప్రక్రియలు మాత్రమే సరిపోవు. ప్రత్యేక విధానాలు అవసరం. ముఖ్యంగా స్పెషలిస్ట్ వైద్యులకు ప్రత్యేక ప్రోత్సాహక భత్యాలు, గ్రామీణ సేవలకు అదనపు అలవెన్సులు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు, నివాస సౌకర్యం, పరిశోధనకు ప్రోత్సాహం, వేగవంతమైన పదోన్నతులు వంటి చర్యలు చేపట్టాలి.

# జీపాలెంలో ఎస్సై హరీష "పల్లెనిద్ర"...

### గంజాయి, సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన!... గంజాయి జోలికెళితే కఠిన చర్యలు.

.(అర్జున్ సమాచారం ప్రతినిధి )జులై 7)

### స్త్రీశక్తి' యాప్‌తో మహిళలకు రక్షణ గాజులమండ్యం ఎస్సై హరీష!.


రేణిగుంట,

రేణిగుంట మండలం, జీపాలెం పంచాయతీ పరిధిలోని జీపాలెం ఎస్సీ కాలనీలో గాజులమండ్యం సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) హరీష ఆధ్వర్యంలో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బస చేసిన ఎస్సై, స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడి పలు సామాజికాంశాలు మరియు రక్షణ చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎస్సై హరీష మాట్లాడుతూ.. యువతను పాడుచేస్తున్న గంజాయి సేవించడం చట్టపరంగా తీవ్రమైన నేరమని హెచ్చరించారు. గంజాయి వంటి వ్యసనాలకు బానిస కావడం వల్ల యువత మంచి, చెడుల విచక్షణను కోల్పోయి, నేరస్తులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎవరైనా గంజాయి విక్రయించినా లేదా సేవించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.ఆపద సమయంలో మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీశక్తి' మొబైల్ యాప్‌ను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఎస్సై సూచించారు. అదేవిధంగా ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించి బ్యాంకు వివరాలు కానీ, ఓటీపీలు కానీ ఎట్టి పరిస్థితిల్లోనూ పంచుకోకూడదని స్పష్టం చేశారు.ఎస్సై హరీష ఇచ్చిన సందేశం పట్ల గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేస్తూ పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట



# కెప్టెన్సీలో ధోని రికార్డును సమం చేసిన శ్రేయస్ అయ్యర్




టి20 ప్రపంచకప్ 2026 నెగ్గిన తర్వాత నుంచి భారత జట్టుకు దరిద్రం పట్టుకున్నట్లు ఉంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో జరిగిన టి20 సిరీస్‌ల్లో భారత జట్టు ఘోర పరభవాన్ని మూటగట్టుకుంది. మొత్తం 7 మ్యాచ్‌లు జరిగితే.. ఆరింటిలో ఓడింది. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. ఈ రెండు పర్యటనల్లో భారత జట్టు ఏ మాత్రం ఫైటింగ్ చేయలేకపోయింది. చివరికి ఐర్లాండ్ చేతిలో కూడా ఘోరంగా ఓడింది. తొలిసారి ఐర్లాండ్ చేతిలో సిరీస్‌ను కోల్పోయింది. టి20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత భారత జట్టులో మార్పులు జరిగాయి. సూర్యకుమార్ యాదవ్‌పై వేటు పడింది. ఫలితంగా శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పారు. ఈ క్రమంలో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ధోని రికార్డును సమం చేశాడు. భారత కెప్టెన్‌గా ఒక్క మ్యాచ్ గెలవని శ్రేయస్ అయ్యర్.. ధోని రికార్డును సమం చేయడం ఏంటంటూ మీరు ఆశ్చర్యపోవచ్చు. అయితే అది నిజం. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో భారత జట్టు 7 టి20లను ఆడింది. ఇందులో ఒక మ్యాచ్ రద్దు కాగా.. మిగిలిన 6 మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. అయితే ఈ 7 మ్యాచ్‌ల్లోనూ టాస్ శ్రేయస్ అయ్యరే గెలిచాడు.వరుసగా 7 టాస్‌లు గెలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గతంలో భారత జట్టు వరుసగా టాస్‌లను ఓడిపోయింది. గతేడాది జరిగిన ఆసియా కప్‌లో అయితే సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలవడం కోసం లెఫ్టాండ్ తో కూడా స్పిన్ చేశాడు. కానీ, ఓడాడు. అయితే శ్రేయస్ అయ్యర్ మాత్రం కెప్టెన్‌గా 7 టాస్‌ల్లోనూ గెలిచాడు.గతంలో మహేంద్ర సింగ్ ధోని వరుసగా 7 సార్లు టాస్ నెగ్గాడు. ఆ తర్వాత మరో భారత కెప్టెన్ ఇలా చేయలేకపోయాడు. తాజాగా శ్రేయస్ అయ్యర్ ఈ ఘనతను అందుకున్నాడు. అయితే భారత కెప్టెన్‌గా ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్‌లో కూడా విజయం సాధించలేకపోయాడు.టి20 సిరీస్‌లో ఘోర ఓటమి తర్వాత భారత జట్టు వన్డే సిరీస్‌కు సిద్ధమైంది. మంగళవారం నుంచి ఆరంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఇంగ్లండ్‌ను ఎదుర్కోనుంది. అయితే ఈ సిరీస్ కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ ప్రీత్ బుమ్రా, శుబ్‌మన్ గిల్‌లు భారత జట్టులోకి రానున్నారు. వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్ కోసం ఈ సిరీస్‌తో సన్నాహకాలు ఆరంభం కానున్నాయి. రోహిత్ శర్మ, కోహ్లీలు ఎంట్రీ ఇవ్వడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొని ఉంది. ఈ మూడు వన్డేల్లో భారత్ గెలుస్తుందో.. లేదంటే టి20 సిరీస్ ప్రదర్శననే కొనసాగిస్తుందో చూడాలి.

# రెండో వన్డేలో విండీస్‌ను ఓడించిన న్యూజిలాండ్

రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలిచిన న్యూజిలాండ్ ఐదు వన్డేల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. కివీస్ ఎడమచేతి వాటం స్పిన్నర్ జేడెన్ లెనాక్స్ అద్భుత ప్రదర్శనతో వెస్టిండీస్ కుప్పకూలింది. లెనాక్స్ 19 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో కరేబియన్ జట్టు 138 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం న్యూజిలాండ్ 104 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. వెస్టిండీస్‌లోని గయానా వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత వెస్టిండీస్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు రాణించడంతో విండీస్ ఓ దశలో 10.3 ఓవర్లకు 63/0తో నిలిచింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. లెనాక్స్ అద్భుతమైన బౌలింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. 8 ఓవర్లలో 19 రన్స్ ఇచ్చి.. 5 వికెట్లు తీశాడు. దీంతో ఆతిథ్య జట్టు కేవలం 75 పరుగుల వ్యవధిలో 10 వికెట్లు కోల్పోయి 138 పరుగులకే ఆలౌట్ అయింది. వెస్టిండీస్ బ్యాటర్లలో జాన్ క్యాంప్‌బెల్ 43 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. వెస్టిండీస్ కేవలం 10 ఓవర్లలోనే తమ చివరి 5 వికెట్లు కోల్పోయింది. 31 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన లెనాక్స్.. తన ఏడో వన్డేలో కెరీర్‌లో తొలిసారిగా ఐదు వికెట్ల ప్రదర్శనను నమోదు చేశాడు. ఎనిమిది ఓవర్లలో 19 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో వన్డే క్రికెట్‌లో న్యూజిలాండ్ స్పిన్నర్లలో మూడో అత్యుత్తమ బెస్ట్ నమోదు చేశాడు. ఎక్కువగా టర్న్ అవుతున్న పిచ్‌పై న్యూజిలాండ్ బ్యాటర్లు కూడా ఇబ్బంది పడ్డారు. 96 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది కివీస్. ఈ సమయంలో టామ్ లాథమ్ 37 రన్స్‌తో అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. మైకెల్ బ్రేస్ వెల్ (24) కూడా రాణించడంతో న్యూజిలాండ్.. 32.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి.. ఛేజ్ పూర్తి చేసింది.



# యువ ఫుట్‌బాల్ మ్యాచ్‌ల్లో భారత క్లబ్‌లు అద్భుత ప్రదర్శన

జపాన్‌లో జరుగుతున్న యువ ఫుట్‌బాల్ మ్యాచ్‌లలో భారత అభివృద్ధి జట్లు (డెవలప్‌మెంట్ స్క్వాడ్స్) ఆకట్టుకునే ప్రదర్శన కనబర్చాయి. జూలై 14, 2027న కురాటే (జపాన్) వేదికగా జరిగిన పోటీల్లో భారత క్లబ్‌లు జపాన్ జే-లీగ్‌కు చెందిన జట్లతో తలపడగా, రెండు జట్లు విజయాలు నమోదు చేయగా, మరో జట్టు తృటిలో ఓటమి చవిచూసింది. రోజంతా జరిగిన మ్యాచ్‌ల్లో అత్యంత ఏకపక్ష విజయాన్ని పంజాబ్ ఎఫ్‌సీ నమోదు చేసింది. అవిస్పా ఫుకుఓకాపై 5-0 తేడాతో ఘన విజయం సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మ్యాచ్ ప్రారంభమైన మూడు నిమిషాల్లోనే సింగమయుమ్ షామి తొలి గోల్ నమోదు చేయగా, 28వ నిమిషంలో మరోసారి గోల్ చేసి జట్టుకు బలమైన ఆధిక్యం అందించాడు. తొలి అర్ధభాగం ముగిసే సమయానికి 42వ నిమిషంలో ఒమాంగ్ డోడుమ్ మరో గోల్ సాధించాడు. రెండో అర్ధభాగంలో 55వ నిమిషంలో నగారిన్ షైజా స్కోరు పెంచగా, ఇంజరీ టైమ్ (90ం2)లో విశాల్ యాదవ్ ఐదో గోల్ చేసి పంజాబ్ ఎఫ్‌సీ విజయాన్ని మరింత ఘనంగా నిలిపాడు. మరో ఆసక్తికర మ్యాచ్‌లో బెంగళూరు ఎఫ్‌సీ 3-2 తేడాతో గిరావాంజ్ కిటాక్యూషుపై విజయం సాధించింది

# మహిళలకు సాయుధ దళాల్లో మేటి అవకాశాలు: రాంచీ నుండి బటిండా వరకు 'షీ సెర్వ్స్' విజయప్రస్థానం

యువతులు తమ హద్దులను దాటి సరికొత్త కలలు కనేలా, సాయుధ దళాలు మరియు వివిధ యూనిఫామ్ సర్వీసులలో ఉన్నత వృత్తిని ఎంచుకునేలా ప్రోత్సహించడానికి జాతీయ మహిళా కమిషన్ ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. 'షీ సెర్వ్స్' పేరుతో ప్రారంభించిన ఈ చారిత్రాత్మక కార్యక్రమం దేశవ్యాప్తంగా యువతులలో సరికొత్త జోష్ నింపుతోంది. 2025 డిసెంబర్ 22న రాంచీలో అధికారికంగా ప్రారంభమైన ఈ ప్రచారంలో మొదటి రోజే దాదాపు 717 మంది యువతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆ తర్వాత కొర్బా, బిలాస్‌పూర్, ఇటానగర్ ప్రాంతాలలో విజయవంతంగా కొనసాగుతూ, ప్రస్తుతం పంజాబ్‌లోని బటిండా నగరానికి చేరుకుని యువతులకు సాయుధ దళాల అవకాశాలపై



అద్భుతమైన స్ఫూర్తిని అందిస్తోంది. ఈ ప్రచారంలో భాగంగా బటిండాలోని గవర్నమెంట్ రాజేంద్ర కాలేజీలో విద్యార్థినులను ఉద్దేశించి జాతీయ మహిళా కమిషన్ గౌరవ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ ప్రసంగించారు. మహిళలు యూనిఫామ్ ధరించినప్పుడు వారు కేవలం దేశాన్ని రక్షించడమే కాకుండా, రాబోయే తరాలకు గొప్ప ఆదర్శంగా నిలుస్తారని ఆమె స్పష్టం చేశారు. ప్రతి యువతిలో ఉండే ధైర్యం, క్రమశిక్షణ మరియు పట్టుదల వారిని నాయకత్వ స్థానాలకు మరియు దేశ సేవకు చేరువ చేస్తాయని భరోసా ఇచ్చారు. దేశ రక్షణ రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా సాగుతున్న ఈ కార్యక్రమం భవిష్యత్ తరాల నారీ శక్తికి ఒక మైలురాయిగా నిలవనుందని ఆమె పేర్కొన్నారు.

# ఇల్లు అద్దెకు ఇస్తున్నారా?

## వివరాలు నమోదు చేయకుంటే ఆస్తులు జప్తు: హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక


నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక శక్తుల కదలికలకు అడ్డుకట్ట వేసేందుకు హైదరాబాద్ పోలీసులు అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇళ్లను, గదులను అద్దెకు ఇచ్చే యజమానులకు పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు ప్రవేశపెట్టిన ప్రత్యేక 'హాక్ ఐ' యాప్‌లో అద్దెదారుల వివరాలను నమోదు చేయడాన్ని ఇకపై తప్పనిసరి చేశారు. ఇంటి యజమానులు తమ ఇళ్లను లేదా గదులను ఎవరికైనా అద్దెకు ఇచ్చే ముందు తప్పనిసరిగా వారి వివరాలను ఈ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అద్దెదారుల ఐడీ కార్డులు, వారి ఫోటోలతో పాటు ఇతర అవసరమైన వివరాలను ఇందులో



నమోదు చేసిన తర్వాతే పోలీసు వెరిఫికేషన్ పూర్తవుతుందని, ఆ ప్రక్రియ ముగిసిన తర్వాతే ఇళ్లను అద్దెకు ఇవ్వాలని అధికారులు స్పష్టం చేశారు. పోలీసుల ముందస్తు వెరిఫికేషన్ లేకుండా, కేవలం సొంత నిర్ణయాలతో ఇళ్లను అద్దెకు ఇస్తే ఇకపై చట్టపరమైన చర్యలు తప్పవని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, సదరు ఆస్తులను సీజ్ చేస్తామని, అవసరమైతే యజమానులకు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ నిబంధనల అమలులో భాగంగా ఇప్పటికే పలు గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర నివాస ప్రాంతాల్లోని యజమానులకు పోలీసులు నోటీసులు కూడా జారీ చేశారు. ముఖ్యంగా నగరంలోని మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి వంటి ఐటీ కారిడార్ పరిధిలో పోలీసులు ఇటీవల జరిపిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అద్దె ఇళ్లల్లో ఉంటూ డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాలు, గంజాయి బ్యాచ్‌లు, సోషల్ మీడియా వేదికగా వ్యభిచార గృహాలు నడుపుతున్న అసాంఘిక శక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. అలాగే ఇళ్లలోనే ఉంటూ నిషేధిత యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సైబర్ నేరగాళ్లు సైతం అరెస్టయ్యారు. ఇలాంటి అసాంఘిక శక్తుల ఆటకట్టించడం కేవలం పోలీసుల వల్లే సాధ్యం కాదని, స్థానిక ఇంటి యజమానుల భాగస్వామ్యంతోనే ఈ నేరాలకు పూర్తిగా చెక్ పెట్టవచ్చని పోలీస్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. అందుకే ప్రతి ఇంటి యజమాని బాధ్యతగా తమ అద్దెదారుల పూర్తి వివరాలను 'హాక్ ఐ' యాప్‌లో నమోదు చేసి పోలీసు యంత్రాంగానికి సహకరించాలని కోరుతున్నారు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం కఠిన చట్టాల పరిధిలోకి రావాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# గోపాల్‌పేటలో గ్రామపంచాయతీ స్థలాలపై తీవ్ర వివాదం: ప్లాట్ల యజమానులకు నోటీసులు జారీ

వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలోని అయోధ్య నగర్ వెంచర్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. గ్రామపంచాయతీకి చెందిన స్థలాలకు అక్రమంగా బై నంబర్లు కేటాయించి విక్రయించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సదరు ప్లాట్లను కొనుగోలు చేసిన ఇద్దరు యజమానులకు గ్రామపంచాయతీ కార్యదర్శి బాలరాజు అధికారికంగా నోటీసులు జారీ చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 114(8), 268 ప్రకారం నిబంధనలను ఉల్లంఘించి గ్రామపంచాయతీ స్థలాన్ని ఆక్రమించినట్లుగా నిర్ధారిస్తూ.. వారికి గతంలో మంజూరైన అనుమతులను రద్దు చేస్తున్నట్లు ఆ



నోటీసుల్లో స్పష్టం చేశారు. మండల కేంద్రంలో కేవలం పంచాయతీ స్థలాలే కాకుండా పార్కు స్థలాలు, ప్రభుత్వ భూములకు సైతం ఇదే తరహాలో బై నంబర్లు కేటాయించి విక్రయాలు సాగిస్తున్నారని స్థానికులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామపంచాయతీకి చెందిన అసలు స్థలాల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని, ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమాల వ్యవహారంపై స్థానికుడు కొంకలి మల్లేష్ జూన్ 16న ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో అప్రమత్తమైన ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించారు. గ్రామపంచాయతీ ఆస్తుల పరిరక్షణ కోసం తన పోరాటం నిరంతరం కొనసాగిస్తానని మల్లేష్ స్పష్టం చేశారు. అధికారుల విచారణ కొనసాగుతున్న తరుణంలో.. ప్రస్తుతం ఈ భూవివాదం గోపాల్‌పేటలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# గురుకుల విద్యార్థుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరించే ఉద్దేశంతోనే తాము ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న హైదరాబాద్‌లోని చైతన్యపురి మహిళా న్యాయ కళాశాల, ఇబ్రహీంపట్నం రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, సరూర్‌నగర్ బాలికల గురుకుల పాఠశాలను మంత్రి హఠాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, హాస్టల్ నిర్వహణ, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఒకే ప్రాంగణంలో మూడు విద్యాసంస్థలు ఉండటం వల్ల తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థినులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అప్పటివరకు ప్రత్యామ్నాయ నీటి ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం హాస్టల్ గదులు, డైనింగ్ హాల్, వంటశాల, క్లాస్ రూమ్‌లు, లైబ్రరీ, టాయిలెట్లను స్వయంగా పరిశీలించిన మంత్రి.. విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లో ఏ చిన్న సమస్య ఉన్నా విద్యార్థులు నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావచ్చని భరోసా ఇచ్చారు. ఆ తర్వాత ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన మంత్రి.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లలను గురుకులాలకు పంపుతున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేలా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల ఉన్నత విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ఆధునిక




వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాసంస్థల నిర్మాణాన్ని చేపట్టిందని గుర్తుచేశారు. విద్యార్థుల కోసం డైట్, కాస్మెటిక్ ఛార్జీలను కూడా ప్రభుత్వం గణనీయంగా పెంచిందని తెలిపారు. అంబేద్కర్ చూపిన బాటలోనే ప్రభుత్వం నడుస్తోందని, గురుకులాలు సామాజిక మార్పుకు కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గురుకులాల సంస్థ కార్యదర్శి కంభంపాటి శారదతో పాటు ఇతర ఉన్నతాధికారులు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో వైభవంగా శ్రీ జగన్నాథ్ రథయాత్ర

## ప్రారంభించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాదులోని ఇస్కాన్ ఆలయం - కూకట్‌పల్లి ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ్ రథయాత్ర - 2026 మహోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై రథయాత్రను ఘనంగా ప్రారంభించారు. శ్రీ జగన్నాథ్ రథయాత్రను పురస్కరించు కొని ఇస్కాన్ టెంపుల్ యాజమాన్యం కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం అశేష జనవాహిని మధ్య భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో 'జై జగన్నాథ్', 'హరే రామ', 'హరే కృష్ణ' నామస్మరణలతో ఆ ప్రాంతమంతా మార్మోగిస్తూ జగన్నాథుడి రథచక్రాలను లాగారు. ఈ కోలాహలంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా పాల్గొని, స్వామి వారి పవిత్ర ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. భక్తజన సందోహంతో కూకట్‌పల్లి పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక శోభతో విరాసిల్లాయి.



# ఖమ్మం జిల్లాపై బీఆర్ఎస్ కక్ష పూరిత వైఖరి: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

:

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తమకు ఓట్లు వేసి సీట్లు ఇవ్వలేదనే కక్షతోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టును, ఇతర నీటి ప్రాజెక్టులను పూర్తిగా గాలికి వదిలేసిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. గురువారం నాడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టును ఆయన సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని చూస్తే కడుపు తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు అధికంగా ఉండే కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు ఎంతగానో ఉపయోగపడే ఈ ప్రాజెక్టుకు గత పాలకులు కావాలనే అన్యాయం చేశారని మండిపడ్డారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జలయజ్ఞం ప్రాజెక్టులకు మహర్దశ పట్టినట్లే, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వాటిని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. తాము ఎలాంటి భేషజాలకు పోకుండా, బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పులు చేసినప్పటికీ ప్రజా ప్రయోజనాల కోసం సీతారామ ప్రాజెక్టుతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టును కూడా సరిదిద్దే తపనతో పనిచేస్తున్నామని తెలిపారు. వారు కట్టారనే ఉద్దేశంతో కాళేశ్వరాన్ని వదిలేయబోమని, అలాగే గిరిజనులకు మేలు చేసే సీతారామ ప్రాజెక్టు ప్రాధాన్యతను గుర్తించి ప్రజల కష్టాలను తీర్చేందుకు దీనిని పూర్తిగా అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. గత పాలకులు ఉన్న నిధులను కొల్లగొడితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఆర్థిక లోటును భర్తీ చేస్తూనే ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలను, మరోవైపు నీటిపారుదల రంగాన్ని కుంటుపడకుండా ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. గత ప్రభుత్వం ఈ సీతారామ ప్రాజెక్టుకు కేవలం 115 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి వదిలేసిందని, కానీ తమ ప్రభుత్వం ఇప్పుడు నిధులు కేటాయించి 1480 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తోందని మంత్రి తెలిపారు. దీని ద్వారా ఖమ్మం, వైరా, సత్తుపల్లి తదితర ప్రాంతాలకు తాగునీటిని అందించడమే కాకుండా, 1.25 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేస్తూ కరవు వచ్చినా రైతులను కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైతే అదనంగా కూడా నీటిని విడుదల చేస్తామని భరోసా ఇచ్చారు. రైతాంగానికి నీరు ఇవ్వాలన్న తపనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం గట్టిగా పనిచేస్తోందని చెప్పారు. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన బీఆర్ఎస్ పెద్దలు కడుపులో విషం పెట్టుకొని అబద్ధాలతో కాలం గడుపుతున్నారని విమర్శించిన పొంగులేటి, పదేళ్ల పాలనలో ప్రజల కష్టాలను గుర్తించని నాటి నాయకులు, ఇప్పుడు ఈ ప్రభుత్వం చేస్తున్న పనితీరును చూసైనా జ్ఞానం తెచ్చుకోవాలని హితవు పలికారు.


# కవలలున్నా రెండో కాన్పులో ప్రసూతి సెలవు

## తీర్పు వెలువరించిన హైకోర్టు

మొదటి కాన్పులో కవలలు పుట్టినా రెండో ప్రసవంలో ప్రసూతి సెలవు మంజూరు చేయాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. మొదటి కాన్పులో కవలలు పుట్టారని, ఇద్దరు పిల్లలు జీవించి ఉన్నారన్న కారణంగా రెండో ప్రసవానికి ప్రసూతి సెలవు నిరాకరించడం చెల్లదని, ఇది రాజ్యాంగంలోని 21వ అధికరణానికి విరుద్ధమని స్పష్టంచేసింది. మొదటి కాన్పులో ఇద్దరు పిల్లలు పుట్టినా రెండో కాన్పుకు చట్టప్రకారం 180 రోజుల ప్రసూతి సెలవు మంజూరు చేయాల్సిందేనని తీర్పు వెలువరించింది. మొదటి కాన్పులో కవలలున్నారన్న కారణంగా ప్రసూతి సెలవును నిరాకరించడాన్ని సవాలు చేస్తూ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎస్సీ గురుకుల సొసైటీలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న జాడి స్వరూపరాణి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కే శరత్ విచారణ చేపట్టారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి ప్రసూతి సెలవు నిబంధనలను సంక్షేమ దృక్పథంతో, మహిళల హకులను పరిరక్షించే విధంగా చూడాలి తప్ప యాంత్రికంగా అమలు చేయరాదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందని గుర్తుచేశారు.

# ఢిల్లీలోని ఎర్రకోట తాత్కాలికంగా మూసివేత..! కారణమిదే

ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోటను జూలై 16 నుండి ఆగస్టు 16 వరకు (నెల రోజులు) మూసి వేయను న్నారు. ఈ నెల 16 నుండి ఆగస్టు 16 వరకు సాధారణ సందర్శకులు, ప్రజల కోసం మూసివేస్తున్నట్లు భారత పురావస్తు శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎర్రకోట వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. పాసులు ఉన్న వారినే లోనికి అనుమతిస్తున్నారు. 2026 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం



తీసుకున్నారు. ఈ జాతీయ వేడుకలు ముగిసిన అనంతరం తిరిగి ఎర్రకోటను పర్యాటకుల సందర్శనార్థం తెరుస్తారు. అప్పటి వరకు పర్యాటకులు సహకరించాలని అధికారులు కోరారు. కాగా, ప్రతి సంవత్సరం దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎర్రకోట ప్రధాన వేదికగా నిలుస్తుంది. ఇక్కడే దేశ ప్రధాన మంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అతిథులు, వేలాది మంది భద్రతా సిబ్బంది, అధికారులు, హాజరవుతారని భావిస్తున్నందున అధికారులు చాలా వారాల ముందు నుండే విస్తృత ఏర్పాట్లు ప్రారంభించారు.

# తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ: కీలక నిర్ణయాలపై సర్వత్రా ఉత్కంఠ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో అత్యవసర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ మీటింగ్ హాల్లో ఈ భేటీ నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కీలక సమావేశం నేపథ్యంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, వివిధ శాఖల ప్రభుత్వ కార్యదర్శులందరూ తప్పనిసరిగా హెడ్క్ క్వార్టర్ లోనే అందుబాటులో ఉండాలని సీఎస్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలకమైన అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ముఖ్య నిర్ణయాలు తీసుకోనుంది. ముఖ్యంగా రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితితో పాటు, ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మూసీ పునరుజ్జీవనం ఫేజ్-1 పనుల పురోగతిపై చర్చించనున్నారు. అలాగే వర్షాభావ పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులపై కూడా కేబినెట్ దృష్టి సారించనుంది. 'ఎల్నినో' ప్రభావం, రాష్ట్రంలో నమోదైన లోటు వర్షపాతం, దీనివల్ల రైతులకు కలిగే ఇబ్బందులను అధిగమించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై కూడా సమీక్షించనున్నారు. మరోవైపు, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్పై ఇటీవల సుప్రీంకోర్టు పొరుగు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, ఈ అంశంపై కేబినెట్ ప్రత్యేకంగా చర్చించనుంది. దీనితో పాటు కృష్ణా, గోదావరి నదీ జలాల బోర్డుల వ్యవహారాలు, ఇతర రాష్ట్రాలతో జరిపిన చర్చల వివరాలను కూడా మంత్రివర్గం సమీక్షించనుంది. రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ, పరిపాలనాపరమైన పరిణామాల మధ్య ఈ అత్యవసర కేబినెట్ భేటీ ఏర్పాటు కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు

హెచ్ఎంఎస్ – తెలంగాణ రక్షణ సేన గాంధేయమార్గంలో పోరాడి సాధించిన సంయుక్త విజయం.



**హైదరాబాద్(అర్జున్ సమాచారం. ప్రతినిధి )జులై 17**

మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకుండా నెలల తరబడి కాలయాపన చేసిన అప్రజాస్వామిక కాంగ్రెస్ ప్రభుత్వం.. నిరంకుశ సింగరేణి యాజమాన్యం మా ఉద్యమానికి దిగివచ్చిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. ఎట్టకేలకు ఈనెల 17, 18 న మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నది.. ఇది వేలాది మంది సింగరేణి కార్మికుల గెలుపు. వారసత్వ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు. వేలాది మంది కార్మికులు అనారోగ్య సమస్యలతో మెడికల్ అన్ ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నెలల తరబడి మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకుండా వారి మనోవేదనకు కారణమవుతోంది. మేము ఉద్యమించామని ఇప్పుడు మాత్రమే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయడం కాదు.. ప్రతి నెలా మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి. సింగరేణి కార్మికులు ఎవరిని సూచిస్తే వారికి వారసత్వ ఉద్యోగం ఇవ్వాలి.. మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ అన్ ఫిట్ చేయాలని ఆమె అన్నారు.

# పట్టణ అభివృద్ధి లో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అవసరం...

4 దశాబ్దాలుగా జిల్లా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న రోటరీ క్లబ్ జగిత్యాల.... ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.




**జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం జులై 16**

జగిత్యాల రోటరీ క్లబ్ – ఆపి ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్ – రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యం లో జగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్డులోని సత్య హరిశ్చంద్ర శ్మశాన వాటికలో 3 డెడ్ బాడీ ఫ్రీజర్ లను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ స్తానిక కౌన్సిలర్ లక్ష్మీ రాజు,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ ,సిరిసిల్ల శ్రీనివాస్, ఏ వి ఎల్ ఎన్ చారి, టివి సూర్యం,కొత్త ప్రతాప్, త్రివేణి సాగర్, ఎన్నాకుల అశోక్, ఆంటోనీ ముత్తు తోపాటు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాజ్ కుమార్, బోడ్ల జగదీష్, నాయకులు రామకృష్ణ రెడ్డి, ఆపి కార్యనిర్వాహక సభ్యురాలు శ్రీమతి రాధికా సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో 40 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్.

**ఈ నెల 23లోపు దరఖాస్తులు.. 25, 27 తేదీల్లో బోధన నైపుణ్య పరీక్షలు!**

**అర్జున్ సమాచారం జులై 16 మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల, జూలై 16: జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో తాత్కాలిక బోధనా సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టినట్లు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్ జిల్లా సమన్వయకర్త కోటూరి రామకల్యాణి తెలిపారు. జిల్లాలోని తొమ్మిది గురుకుల విద్యాసంస్థల్లో మొత్తం 40 ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల--కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. 25వ తేదీన జూనియర్ అధ్యాపకులు, పీజీ అధ్యాపకుల ఖాళీలకు, 27వ తేదీన పట్టభద్ర ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయుల ఖాళీలకు ఉదయం 9 గంటల నుంచి బోధన నైపుణ్య పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్ అధ్యాపకులు, పీజీ అధ్యాపకుల పోస్టులకు సంబంధిత విభాగంలో స్నాతకోత్తర పట్టాతో పాటు బోధనా శిక్షణ అర్హత ఉండాలని పేర్కొన్నారు. పట్టభద్ర ఉపాధ్యాయుల పోస్టులకు సంబంధిత పట్టా, బోధనా శిక్షణ అర్హత తప్పనిసరి అని తెలిపారు. అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు, అసలు ధ్రువపత్రాలు, వాటి నకలు ప్రతులతో నిర్ణీత గడువులో హాజరుకావాలని సూచించారు. బాలికల విద్యాసంస్థల ఖాళీలకు మహిళలే అర్హులని స్పష్టం చేశారు. ఎంపిక కమిటీ నిర్ణయం మేరకు ప్రకటించిన ఖాళీల్లో అవసరాన్ని బట్టి మార్పులు ఉండవచ్చని వెల్లడించారు. జిల్లాలో పురుషులకు జూనియర్ అధ్యాపకుల విభాగంలో భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్ష శాస్త్రం, జంతు శాస్త్రం, పౌర శాస్త్రం విభాగాల్లో ఒక్కో ఖాళీ, పీజీ అధ్యాపకుల విభాగంలో గణితం, జీవ శాస్త్రం, సామాజిక శాస్త్రం విభాగాల్లో ఒక్కో ఖాళీ, ఆంగ్లంలో రెండు ఖాళీలు, పట్టభద్ర ఉపాధ్యాయుల విభాగంలో జీవ శాస్త్రం ఒక ఖాళీ, పాక్షిక కాల హిందీ నాలుగు ఖాళీలు, చిత్రలేఖన ఉపాధ్యాయులు రెండు ఖాళీలు, గ్రంథపాలకుడు ఒక ఖాళీ ఉన్నట్లు తెలిపారు. మహిళలకు జూనియర్ అధ్యాపకుల విభాగంలో ఆంగ్లం, రసాయన శాస్త్రం, పౌర శాస్త్రం విభాగాల్లో ఒక్కో ఖాళీ, గణితంలో రెండు ఖాళీలు, పీజీ అధ్యాపకుల విభాగంలో ఆంగ్లం, గణితం, భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం, సామాజిక శాస్త్రం విభాగాల్లో ఒక్కో ఖాళీ, పట్టభద్ర ఉపాధ్యాయుల విభాగంలో గణితం, జీవ శాస్త్రం, సామాజిక శాస్త్రం విభాగాల్లో ఒక్కో ఖాళీ, పాక్షిక కాల హిందీ నాలుగు ఖాళీలు, శారీరక విద్యా ఉపాధ్యాయులు రెండు ఖాళీలు, సంగీత ఉపాధ్యాయురాలు, చేతిపనుల ఉపాధ్యాయురాలు, గ్రంథపాలకురాలు, సిబ్బంది నర్సు విభాగాల్లో ఒక్కో ఖాళీ ఉన్నట్లు వివరించారు. గత నెల 27న లక్షెట్టిపేటలో నిర్వహించిన పాక్షిక కాల ఉపాధ్యాయుల బోధన నైపుణ్య పరీక్షకు హాజరైన అభ్యర్థులు కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కోటూరి రామకల్యాణి తెలిపారు.



# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సులు

## ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారుల సూచన

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 16**

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ సూచించారు. రత్నాపూర్, సుందిళ్ల, ముస్త్యాల, నవాబుపేట, ఆదివారం పేట గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుముఖం పట్టిందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం భూగర్భ జలాలు సుమారు ఒకటిన్నర నుంచి రెండు మీటర్ల వరకు తగ్గాయని, దీని ప్రభావం బోర్లు, బావుల ఆధారంగా సాగు చేసే వరి పంటపై తీవ్రంగా పడే అవకాశముందని వివరించారు. ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు పూర్తిగా నిండకపోవడంతో కాలువల ద్వారా నీటి సరఫరా తగ్గే అవకాశం ఉందని, జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గడం వల్ల విద్యుత్ సరఫరాపైనా ప్రభావం ఉండవచ్చని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు కూరగాయలు, ఆయిల్ పామ్‌తో పాటు ఇతర ఆరుతడి పంటలను ప్రత్యామ్నాయంగా సాగు చేయాలని సూచించారు. తహసీల్దార్ సుమన్ మాట్లాడుతూ, వరికి బదులుగా నీటి అవసరం తక్కువగా ఉండే అపరాలు, ఇతర ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, అరవింద్, రమేష్ రత్నాపూర్, నవాబుపేట, ఆదివారం పేట, సుందిళ్ల, ముస్త్యాల గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పల్లె ప్రతిమ, రొడ్డ మమత, ముసుకుల నరేందర్ రెడ్డి, సుంకరి మహేష్, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# హోంగార్డు మృతికి కారణమైన బస్సు జాడ కనిపెట్టిన పోలీసులు..

**అర్జున్ సమాచారం జులై 16 మంచిర్యాల ప్రతినిధి:**

నజీర్‌పల్లి పైవంతెన ప్రమాద ఘటన ఛేదన.. సీసీ దృశ్యాల ఆధారంగా బస్సు, డ్రైవర్ గుర్తింపుజైపూర్, జూలై 16:రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో హోంగార్డు మృతి చెందిన రోడ్డు ప్రమాద ఘటనను జైపూర్ పోలీసులు ఛేదించారు. సీసీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రమాదానికి కారణమైన బస్సును, దాని డ్రైవర్‌ను గుర్తించినట్లు జైపూర్ ఎస్ఐ భూమేష్ తెలిపారు. ఈ నెల 9వ తేదీ రాత్రి రామగుండం పోలీసు కమిషనరేట్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో నజీర్‌పల్లి పైవంతెన వద్ద రోడ్డు దాటుతుండగా ఓ బస్సు ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మరుసటి రోజు రాత్రి మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సీఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ భూమేష్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సీసీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా విచారణ చేపట్టగా ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన టీఎస్--20--జెడ్--0012 నంబరు గల బస్సు ప్రమాదానికి కారణమైనట్లు తేలింది. బస్సును నడిపిన వ్యక్తి బెజ్జూర్‌కు చెందిన జంగిటి రాజేశ్‌గా గుర్తించారు. అతడు ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది. ప్రమాద సమయంలో బస్సు ఆసిఫాబాద్ నుంచి గోదావరిఖని వైపు వెళ్తున్నట్లు దర్యాప్తులో నిర్ధారణ అయిందని తెలిపారు. విచారణలో తన తప్పిదాన్ని డ్రైవర్ అంగీకరించినట్లు ఎస్ఐ భూమేష్ పేర్కొన్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.




# కార్మికుల నిధులు జమ చేయని సంస్థపై చర్యలు తీసుకోవాలి

## ప్రతి నెల ఐదో తేదీలోపు వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి..

**అర్జున్ సమాచారం జులై 16 మంచిర్యాల ప్రతినిధి:**

హాజీపూర్, జూలై 16:ప్రభుత్వ వైద్య కళాశాలలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమ నిధులను వారి ఖాతాల్లో జమ చేయని కాంట్రాక్టు సంస్థపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం గుడిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దేవోజీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాలలో పారిశుద్ధ్య కార్మికులు, ఊడ్చిపని చేసే కార్మికులు, భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్న వారి వేతనాల నుంచి కోత విధించిన ఉద్యోగుల భవిష్య నిధి, ఉద్యోగుల బీమా నిధి మొత్తాలను గత తొమ్మిది నెలలుగా సంబంధిత కాంట్రాక్టు సంస్థ కార్మికుల ఖాతాల్లో జమ చేయలేదని ఆరోపించారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి నెల ఐదో తేదీలోపు వేతనాలు చెల్లించాలని, వేతనాల నుంచి కోత విధించిన ఉద్యోగుల భవిష్య నిధి, ఉద్యోగుల బీమా నిధి మొత్తాలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు విజయ, కవిత, పద్మ, రేణుక, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌కు బీసీ సమాజ్ వినతి.. అన్ని వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి

**అర్జున్ సమాచారం జులై 16 మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల, జూలై 16 : పట్టణంలోని శ్రీ విశ్వనాథ ఆలయ పాలకమండలి అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని బీసీ సమాజ్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. పాలకమండలిలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మహిళలు, ఇతర సామాజిక వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీ విశ్వనాథ ఆలయ పాలకమండలి అధ్యక్ష పదవిని చాలా సంవత్సరాలుగా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించడం సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన బీసీలకు నాయకత్వ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఆలయ పాలకమండలి నియామకాల్లో సమాన అవకాశాలు, పారదర్శకత, సామాజిక న్యాయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు జరిగిన నియామకాలపై సమీక్ష నిర్వహించి, రాబోయే పాలకమండలి నియామకంలో అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయించేలా దేవాదాయ శాఖకు తగిన సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బీసీ సమాజ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మణ్, జిల్లా నాయకులు పెద్దపెల్లి సూరయ్య, చల్ల విజయ్ కుమార్, కొండ రాజు, కుదుక మోహన్ తదితరులు పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA






# 'లెనిన్' రూ.100 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయం..

### సక్సెస్ మీట్‌లో నాగవంశీ ఆసక్తికర వ్యాఖ్యలు

అక్కినేని అఖిల్ కెరీర్‌లో అతిపెద్ద విజయంగా నిలిచిన 'లెనిన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో గుంటూరులో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా వసూళ్లు, ప్రేక్షకుల ఆదరణ, రూ.100 కోట్ల క్లబ్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు ట్రేడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సక్సెస్ మీట్‌లో మాట్లాడిన నాగవంశీ.. 'లెనిన్' విడుదలకు ముందే ఇది అఖిల్ కెరీర్‌లో తొలి రూ.100 కోట్ల గ్రాస్ సాధించే చిత్రంగా నిలుస్తుందని తాను బలంగా నమ్మానని తెలిపారు. అదే నమ్మకంతో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చామని, ఇప్పుడు ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణ ఆ విశ్వాసాన్ని నిజం చేస్తోందని చెప్పారు.



# మాట నిలబెట్టుకున్న అఖిల్..

అక్కినేని అఖిల్ తన అభిమానుల పట్ల ఉన్న అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. సోషల్ మీడియాలో 'అయ్యగారే నెంబర్ వన్' అంటూ సందడి చేసే గుంటూరుకు చెందిన వీరాభిమాని నాగరాజును ఎట్టకేలకు వ్యక్తిగతంగా కలుసుకుని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఈ భేటీలో చోటు చేసుకున్న భావోద్వేగ క్షణాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవల విడుదలైన 'లెనిన్' సినిమా సందర్భంగా థియేటర్ల వద్ద నాగరాజు చేసిన హంగామా అందరినీ ఆకట్టుకుంది. అఖిల్ కటౌట్‌లకు పాలాభిషేకాలు చేయడం, కొబ్బరికాయలు కొట్టడం, ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఆ వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ కావడంతో అఖిల్ దృష్టికి కూడా చేరాయి. అప్పుడే అవకాశం దొరికితే నాగరాజును తప్పకుండా కలుస్తానని అఖిల్ హామీ ఇచ్చారు.

# నా కెరీర్‌లోనే బెస్ట్ స్క్రీన్‌ప్లే

పోసాని కృష్ణమురళి ప్రధాన పాత్రలో నటిస్తూ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం 'ఆపరేషన్ అరుణా రెడ్డి'. హిందోళ చక్రవర్తి, కాజల్ శర్మ, అయేషా ఖాన్ తదితరులు ప్రధాన పాత్రధారులు. ఈ నెల 17న విడుదలకానుంది. మంగళవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ 'నేను పనిచేసిన అన్ని చిత్రాల్లో 'ఆపరేషన్ అరుణారెడ్డి'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే ఇచ్చానని చెప్పగలను. ఈ సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఎక్కడా అసభ్యతకు తావు లేకుండా ఈ సినిమాను తెరకెక్కించాం' అన్నారు. ఈ చిత్రానికి మహదేవ్ ఏలెందర్ సంగీతాన్నందించారు.




# అనకాపల్లిలో జరిగే ప్రేమకథ

విక్రమ్ సహిదేవ్, సంధ్య వశిష్ఠ జంటగా నటిస్తున్న చిత్రం 'అనకాపల్లి'. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కాండ్రేగుల నాయుడు, త్రినాథ రావు నక్కిన నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 7న విడుదలకానుంది. ఈ సినిమాలోని 'ఎలగే పిల్ల' అనే పాటను ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ విడుదల చేశారు. దేవ్‌జండ్ సంగీతాన్నందించిన ఈ పాటను అనంత్‌శ్రీరామ్ రచించారు. అనకాపల్లి నేపథ్యంలో నడిచే ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇదని, సంగీతానికి చాలా ప్రాధాన్యం ఉంటుందని, ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఆకట్టుకుంటున్నాయని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: దేవ్‌జండ్, కథ, స్క్రీన్‌ప్లే: త్రినాథరావు నక్కిన, దర్శకత్వం: ఖగేష్ తమ్మినేని.

# నిరీక్షణకు తెర 23న వస్తున్న 'జన నాయగన్'

తమిళనాడు సీఎం, అగ్ర కథానాయకుడు దళపతి విజయ్ అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. సెన్సార్ చిక్కుల్లో పడి విడుదల విషయంలో వరుస వాయిదాలు ఎదుర్కొన్న 'జన నాయగన్' సినిమా విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 23న భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా బుధవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.ఇందులో దళపతి విజయ్ పోలీస్ గెటప్‌లో స్టైలిష్ అండ్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. రాజకీయరంగ ప్రవేశం సమయంలోనే 'జన నాయగన్' తన చివరి చిత్రమని ప్రకటించారు హీరో విజయ్.

ఇక తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. విజయ్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత విడుదలవుతున్న చిత్రమిదే కావడంతో సామాన్య ప్రజానీకంలో కూడా ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. హెచ్.వినోద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది.





# గ్రామ శ్రేయస్సు కోసం గాలి దేవుడు, చిన్నయ్య--పెద్దయ్య దేవుళ్లకు మొక్కులు



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 16

మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ముదిరాజ్ కులస్తులు, గ్రామ ప్రజలు కలిసి గాలి దేవుడు, చిన్నయ్య--పెద్దయ్య దేవుళ్లకు సంప్రదాయబద్ధంగా మొక్కులు సమర్పించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఆచారాన్ని ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఈ మొక్కులు సమర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండెవెన సంధ్య బానేష్, మాజీ వైస్ ఎంపీపీ ఊదరి శంకర్, సాదుల తిరుపతి, నీరటి స్వామి, సాదుల ఓదెలు, పెయ్యాల సంతు, మట్ట తిరుపతి, శ్రీను జన్నే, మరాఠీ శ్రీను, ముదిరాజ్ పెద్దమనుషులు సాదుల చంద్రయ్య, మబ్బు బాణయ్య, ఊదరి శంకర్, కొంతం రాజుతో పాటు గ్రామ పెద్దలు, ముదిరాజ్ కులస్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెన్నూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఓట్ల తొలగింపు కుట్ర?

**అధికారుల తీరుపై అనుమానాలు: బీఆర్ఎస్ మాజీ భీమారం మండల పార్టీ అధ్యక్షులు కలగూర రాజకుమార్ మండిపాటు**

**ప్రతి ఇంటికి వెళ్లని బీఎల్ఓలు..**



భీమారం (మంచిర్యాల), అర్జున్ సమాచారం : జూలై ,14

చెన్నూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు వారి కుటుంబ సభ్యుల ఓట్లను లక్ష్యంగా చేసుకుని పథకం ప్రకారం తొలగించేందుకు కుట్ర జరుగుతోందనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బీఆర్ఎస్ మాజీ భీమారం మండల పార్టీ అధ్యక్షులు కలగూర రాజకుమార్ ఆరోపించారు. నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న ఈ ఓటర్ల సర్వే వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిష్పాక్షికంగా విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం బీఎల్ఓలు ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి 'హౌస్ టు హౌస్' సర్వే నిర్వహించాలని రాజకుమార్ గుర్తుచేశారు. అవసరమైన ఫారాలను నింపించి, వాటికి సంబంధించిన రిసీవ్డ్ కాపీలను ఓటర్లకు అక్కడికక్కడే అందజేయాల్సి ఉందన్నారు. అయితే భీమారం గ్రామ పంచాయతీతో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఈ నిబంధనలు అస్సలు అమలు కావడం లేదని ధ్వజమెత్తారు. సరిగ్గా విధులు నిర్వహించకుండా, అధికారులకు గట్టిగా ఫిర్యాదు చేసిన తర్వాత మాత్రమే ఎన్యుమరేషన్ ఫారాలు ఇవ్వడం జరుగుతోందని ఆయన తెలిపారు. కొన్ని చోట్ల ఏకపక్షంగా వ్యవహరిస్తూ కేవలం కాంగ్రెస్ నాయకులకు, ఆ పార్టీ బీఎల్ఏల కు మాత్రమే ఫారాలు అందిస్తున్నారని, ఇతర రాజకీయ పార్టీల బీఎల్ఏలకు కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదని తీవ్రంగా విమర్శించారు. "భీమారం గ్రామ పంచాయతీలో బీఎల్ఓలు ప్రతి ఇంటికీ వెళ్లకుండా, ఒకే చోట కూర్చొని ప్రజలనే అక్కడికి రమ్మని హుకుం జారీ చేస్తున్నారు. తీరా అక్కడికి వెళ్లిన ఓటర్లతో అత్యంత నిర్లక్ష్యంగా, అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. 'చేసుకుంటే చేసుకోండి, లేకపోతే లేదు' అంటూ పొగరుబోతు సమాధానాలు చెబుతున్నారని పలువురు ఓటర్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇలాంటి ప్రవర్తనను ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదు."

--- కలగూర రాజకుమార్

ఈ పరిణామాలన్నీ గమనిస్తుంటే ఓట్ల వ్యవహారంలో స్థానిక అధికార పార్టీ రాజకీయ జోక్యం ఉందనే అనుమానాలు బలపడుతున్నాయని రాజకుమార్ పేర్కొన్నారు. ఒకవేళ ఈ కుట్రలో స్థానిక మంత్రి ప్రమేయం లేకపోతే.. ఆయన వెంటనే దీనిపై స్పందించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పోలింగ్ గడువు పొడిగించిన నేపథ్యంలోనైనా బీఎల్ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ తరఫున కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు అధికారికంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో ధర్మారం సర్పంచ్ దాసరి మనీదీపక్, మాజీ వైస్ ఎంపీపీ సమ్మయ్య, సీనియర్ నాయకులు చిప్ప పురుషోత్తం, సూరం లచ్చన్న, యువ నాయకులు కుంబ్రే బబ్లు, మాజీ వార్డు సభ్యుడు పూజారి కృష్ణ, ఆరెపల్లి రాజబాబు, చకినారపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో మహిళకు గాయాలు

**గ్రామాల్లో పెరుగుతున్న కోతుల బెడదతో ప్రజల్లో ఆందోళన**

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 16

కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన కొలిపాక అనూష కోతుల దాడిలో గాయపడింది. గురువారం తమ పశువుల వద్దకు వెళుతున్న సమయంలో ఒక్కసారిగా రెండు మూడు కోతులు వెంటబడి దాడి చేసి కొరకడంతో ఆమెకు గాయాలయ్యాయి. అనంతరం కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందగా, వైద్య సిబ్బంది అవసరమైన ఇంజక్షన్లు అందించారు. కమాన్‌పూర్ మండలంలోని పేరాపల్లి, రొంపికుంట, గుండారం, రాజాపూర్ తదితర గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. వందల సంఖ్యలో కోతులు గ్రామాల్లో సంచరిస్తూ ఇళ్లలోకి చొరబడి వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని కోతుల బెడద నుంచి గ్రామాలను విముక్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# నాగేపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

**ముఖ్య అతిథిగా శిబిరాన్ని ప్రారంభించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్**

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 16





రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో, గొల్లపల్లి రాయమల్లు ఆధ్వర్యంలో ఆయన సతీమణి కీర్తిశేషులు గొల్లపల్లి రమాదేవి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో కంటి సంబంధిత అన్ని వ్యాధులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. శస్త్రచికిత్స అవసరమైన రోగులను గుర్తించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రోగులకు ఉచిత రవాణా, భోజనం, మందులు, లెన్స్‌లు, అవసరమైన వైద్య సేవలను కూడా ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో మొత్తం 70 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 30 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించి ఉచిత బస్సు సౌకర్యంతో కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ చైర్మన్ మేకల మారుతి యాదవ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ ఎల్లా రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి కొమురయ్య, సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, ఉప సర్పంచ్ యసం సతీష్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు తీగల సదయ్య, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వేగోళపు సంతోష్, యూత్ ఉపాధ్యక్షుడు నాడెం శ్రీనివాస్, భద్రపు శ్రీనివాస్, మైలారం అనిల్, పందుల సోము, రామిని గోపాలకృష్ణ, వేగోళపు రాయమల్లు, మంతిని వెంకన్న, మంతిని లచ్చన్న, నల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ప్రతినిధులు, రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్య బృందం, గొల్లపల్లి రాయమల్లు, వారి కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఇలాంటి ఉచిత నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## పారిశుద్ధ్యానికి పెద్దపీట

**వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం: సర్పంచ్ జంగిలి పోచాలు**



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 16

కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తున్నామని గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు తెలిపారు. గురువారం గ్రామంలోని అంబేద్కర్ నగర్‌లో చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వివిధ కాలనీలు, వీధుల్లో పెరిగిన పిచ్చి మొక్కలను ప్రత్యేక యంత్రంతో తొలగించారు. అలాగే మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగింపజేశారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం నిర్వహిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వీధి దీపాల ఏర్పాటు కూడా చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యులు దామెర దేవయ్య, గరిగంటి కృష్ణ, గ్రామ కార్యదర్శి బచ్చుల ప్రసాద్, కారోబార్ రాచకొండ భీమరాజు, కాంగ్రెస్ నాయకుడు ముకుంద శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతో కమాన్‌పూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

**సుభాష్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం**

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 16

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహాయ సహకారాలతో కమాన్‌పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుభాష్‌నగర్‌లో ఈజీఎస్ (ఉపాధి హామీ) నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో మంజూరైన నిధులతో ఈ అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సుభాష్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు గుంజపడుగు నవీన్, కమ్మగోని మౌనిక, మల్లారపు మానస--అరుణ్ కుమార్, మేడగోని సత్యమ్మ--శ్రీనివాస్, బోగే లక్ష్మి--రమేష్, మెరుగు కుమార్, గోడిశెల లింగస్వామి, నాయకులు నగునూరి నర్సయ్య, రంగు శ్రీనివాస్, బొజ్జ రాజసాగర్, బొజ్జ చారి, గర్రెపెల్లి వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి

**ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే అవకాశం: మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ**



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 16

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కమాన్‌పూర్ మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ సూచించారు. గురువారం గుండారం గ్రామంలోని రైతు వేదికలో రైతులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిందని, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది భూగర్భ జలాలు సుమారు ఒకటిన్నర నుంచి రెండు మీటర్ల వరకు తగ్గినట్లు తెలిపారు. దీనివల్ల బోర్లు, బావుల ఆధారంగా సాగు చేసే వరి పంటపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు పూర్తిగా నిండకపోతే కాలువల ద్వారా నీటి సరఫరా తగ్గుతుందని, అలాగే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశమూ ఉందని వివరించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరికి బదులుగా అపరాలు, ఇతర ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం, పంటల ఎంపిక, నీటి వినియోగంపై మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు డి. శ్వేత, వి. నవీన్ నాగారం, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జంగిలి పోచాలు, పొనగంటి కుమార్, శీలారపు మల్లయ్య, ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు

**ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని వ్యవసాయ శాఖ సూచన**

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 16

ముత్తారం మండలంలోని ముత్తారం, ధర్యాపూర్, హరిపురం గ్రామపంచాయతీల్లో ఎల్‌నినో ప్రభావం, పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో జూలై, ఆగస్టు నెలల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం భూగర్భ జలాలు సుమారు 1.5 మీటర్ల వరకు తగ్గాయని, తగినంత వర్షాలు లేకపోవడంతో చెరువులు, కుంటల్లో సుమారు 50 శాతం మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయని వివరించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా స్వల్పకాలిక వరి రకాలను ఎంపిక చేసుకోవడంతో పాటు కందులు, పెసలు, మినుములు, నువ్వులు, జొన్న, సజ్జలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, సహాయ విద్యుత్ ఇంజనీర్ నితీశ్, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కే. మనీషా, బి. శశిధర్, రైతులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.